కుక్కల దాడులు.. ప్రజల బెంబేలు

- కోదాడలో వీధి కుక్కల స్వైరవిహారం
- చిన్నారులు, వాహనదారుల వెంట పడి కరుస్తున్న శునకాలు
- నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు



కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో సంచరిస్తున్న కుక్కలు



శ్రీమన్నారాయణ కాలనీలో..

కోదాడరూరల్ : వీధి కుక్కల బెడదతో కోదాడ పట్టణం, పరిసర గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కుక్కలు పిల్లలు, మహిళలు, ద్విచక్రవాహనదారుల వెంటపడి కరుస్తున్నాయి. రాత్రి వేళలో రోడ్లపై గుంపులుగా ఉంటూ వచ్చీపోయే వారిపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీంతో ప్రతి రోజూ ఎక్కడో ఓ చోట ప్రజలు కుక్కకాటుకు గురవుతూనే ఉన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల వీధి కుక్కల దాడిలో ముగ్గురు చిన్నారులు బలయ్యారు. అయినప్పటికీ అధికారులు ఎందుకు కుక్కల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కుక్కల బెడదపై స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా వాటిని అరికట్టలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అయితే కుక్కల సంఖ్య పెరగకుండా బర్త్ కంట్రోల్ సర్జరీలు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఇక మున్సిపాలిటీ అధికారులు అప్పుడప్పుడు కుక్కలను పట్టించి తరలించినా నెలరోజుల తర్వాత యాధావిధిగా అవి వస్తూనే ఉన్నాయి.

వాహనాల వెంట పడుతూ..

కోదాడ పట్టణ, గ్రామాల శివారులో వ్యర్థాలతో పాటు పశువుల కళేబరాలు పడేస్తున్నారు. దీంతో వాటిని తినేందుకు కుక్కలు శివారు ప్రాంతాలకు వెళ్తున్నాయి. ఆ సమయంలో అటుగా వెళ్లిన పాదచారులు, వాహనదారుల వెంట పడుతున్నాయి. దీంతో వాహనదారులు భయందోళనకు గురై అదుపుతప్పి కిందపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. హుజూర్‌నగర్ ఫ్లైఓవర్ వద్ద సర్వీస్ రోడ్డు వెంట రెండు కుక్కలు ఓ ద్విచక్రవాహనదారుడి వెంట పడడడంతో అతను కిందపడగా అక్కడే ఉన్న పశువుల కాపరి వాటిని తరమడంతో స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

120 మందికి పైగా గాయాలు..

కోదాడలో గత ఆరు నెలలుగా 120 మందికి పైగా కుక్కకాటుగా గురయ్యారు. గోపిరెడ్డినగర్‌లో వారం రోజుల కిందట ఓ చిన్నారి వీధిలో ఆడుకుంటుండగా కుక్క కరిచింది. నయానగర్‌లో నెల రోజుల క్రితం స్కూల్‌కు వెళ్లి వస్తున్న విద్యార్థిని కుక్క కరిచింది. శ్రీమన్నారాయణ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న మహిళను కరిచేందుకు కుక్క వెంటపడగా గమనించిన స్థానికులు తరమడంతో ఆమె క్షేమంగా బయటపడింది. మండలంలోని ఓ గ్రామంలో నెల రోజుల కిందట అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తున్న ఓ చిన్నారిపై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.

కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలి



కోదాడలోని వీధుల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. మహిళలపై, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులపై దాడులు చేస్తున్నాయి. అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి.

– చెరుకు అశోక్, కోదాడ

కళా వేదిక ప్రారంభం



కళావేదికను ప్రారంభిస్తున్న దాతలు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌లో ఆ కళాశాల రిటైర్డు అధ్యాపకుడు సాదం ఆదినారాయణ తన సతీమణి సాదం పుల్లమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన కళావేదికను మంగళవారం ప్రారంభించారు. ఆదినారాయణ కుమారులు సాదం కోటేశ్వరరావు, శ్రీనివాసరావులు కళావేదిక నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందజేయగా, కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు పలువురు దాతలు సహకరించారు. ఈ సందర్భంగా దాతలకు కళాశాల అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు, ఉష, విజయకుమారి, శైలజ, మాజీ ఎంపీపీ చెన్న బోయిన సైదులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

31లోగా ఆటల పోటీలు పూర్తి చేయాలి

హుజూర్‌నగర్ : ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో భాగంగా 14 నుంచి 17 ఏళ్ల లోపు బాలబాలికల మండల స్థాయి ఆటల పోటీలను ఆగస్టు 31 లోగా పూర్తి చేయాలని ఎంఈఓలు సైదానాయక్, చత్రునాయక్‌లు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని క్యాంపు హై స్కూల్‌లో నిర్వహించిన నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాటాడారు. నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను సెప్టెంబర్ 15 లోపు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రవి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికే ప్రాధాన్యం

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలో ప్రజారోగ్యానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో చేపడుతున్న ఫీవర్ సర్వే, పారిశుద్ధ్య పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ యాకుబ్‌పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు అధికారులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

బంద్‌కు సహకరించాలి

నడిగూడెం : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం చేపట్టబోయే భారత్ బంద్‌కు సహకరించాలని పలువురు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు, మాల మహానాడు నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్‌కు ముందస్తుగా వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు పసుపులేటి మల్లికార్జున్, నాయకులు గుజ్జ అంజి, ధామస్, గుండోజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గరిడేపల్లి ఎస్‌ఐగా నరేష్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ సలికంటి నరేష్

గరిడేపల్లి : గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా సలికంటి నరేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సైదులును వీఆర్‌కు అటాచ్ చేశారు. ఇదే పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ– 2గా ఉన్న నరేష్‌కు ఎస్‌ఐగా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

అనంతగిరి : మండలంలోని పాలారం గ్రామానికి చెందిన వీరబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మృతుని కుటుంబానికి కోదాడ ముదిరాజ్ సంఘం నాయకులు రూ.15వేల ఆర్థికసాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నియోజకవర్గ కన్వీనర్ మూసి శ్రీనివాస్ ముదిరాజ్, అల్లి వీరబాబు, చిలక రమేష్, తోకల మల్సూర్, గుండ్లపల్లి వెంకన్న, లింగం భద్రయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా వీధి లైట్లు ఏర్పాటు



వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తున్న శ్రీను

నడిగూడెం : మండల కేంద్రంలోని వడ్డెర కాలనీతో పాటు ప్రధాన రహదారి వెంట మాజీ వార్డు సభ్యుడు, సామాజిక కార్యకర్త వల్లెపు శ్రీను మంగళవారం సొంత ఖర్చులతో వీధిలైట్లు ఏర్పాటు చేశాడు. దీంతో శ్రీనును స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరంగుల వీరయ్య, పల్లపు తిరుమలేష్, దేవరంగుల అరవింద్, పల్లపు రంగయ్య పాల్గొన్నారు.

దళితుల సాగు భూమి సమస్య పరిష్కరించాలి

మునగాల : మండలంలోని గణపరంలో దళితుల సాగు భూమి సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మంగళవారం స్థానిక తహసీల్దార్ వి.ఆంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణవరంలో సర్వే నంబర్ 28లో చెరువు శిఖం కింద ఉన్న సాగు భూమిని నిరుపేద దళితులైన సూరేపల్లి శ్రీను, సూరేపల్లి నాగార్జున కుటుంబాలు తమ తాత, తండ్రుల నుంచి వారసత్వంగా సాగుచేసుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన ఓ భూ స్వామి అధికార పార్టీ నాయకుల అండదండలతో దౌర్జన్యంగా సదరు భూమిని ఆక్రమించుకొని తన పొలంలో కలుపుకున్నట్లు ఆరోపించారు. భూ బాధితులు సూరేపల్లి శ్రీను, మాతంగి భిక్షం, వెంకటేశం, బాబు పాల్గొన్నారు.

నాయనమ్మకు తలకొరివి పెట్టిన మనుమరాలు

మునగాల : నాయనమ్మకు మనుమరాలు తలకొరివి పెట్టిన ఘటన మంగళవారం మునగాల మండలంలోని వెంకట్రాంపురంలో జరిగింది. పెన్‌పహాడ్ మండలం భక్షాపురం గ్రామానికి చెందిన రాంపంగు నర్సమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 20 ఏళ్ల క్రితం తన కుమారుడు చనిపోవడంతో నాటి నుంచి ఆమె వెంకట్రాంపురంలోని కుమార్తె ఇంటి వద్ద ఉంటోంది. కాగా మంగళవారం అనారోగ్యంతో నర్సమ్మ (80) మృతి చెందింది. దీంతో నరసమ్మ కుమారుడి కూతురు హిమబిందు తన నాయనమ్మకు తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించింది.

నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మండలంలోని జగనాతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు రామస్వామి, మండల ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు జమీల, పంచాయతీ కార్యదర్శి అరుణశ్రీ, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

మత్తుకు బానిస కావొద్దు

నేరేడుచర్ల : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు డి.ధనుంజయనాయుడు అన్నారు. మంగళవారం నేరేడుచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత సామాజిక బాధ్యతతో జీవించాలన్నారు. ఆయన వెంట నాయకులు సింహాద్రి, చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనసూర్యమ్మ మృతి సీపీఎంకు తీరని లోటు



అనసూర్యమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జూలకంటి రంగారెడ్డి తదితరులు

మునగాల : నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బతికి, సీపీఎం నిర్మాణం కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగశీలి ముదిరెడ్డి అనసూర్యమ్మ మృతి పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మునగాల మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు అనసూర్యమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. అనసూర్యమ్మ మృతదేహాన్ని రంగారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మునగాల పరగణాలో ఆనాడు కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్న నరసింహులగూడెంలో సీపీఎం నిర్మాణం కోసం ఇద్దరు కుమారులు బలైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో పార్టీ శ్రేణులకు అండగా ఉండి కుటుంబాన్ని కాపాడడంలో అనసూర్యమ్మ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండలాల కార్యదర్శులు చందాచంద్రయ్య, సూర్యనారాయణ, నాయకులు సైదా, కొండారెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జూలకంటి రంగారెడ్డి పరామర్శ

గరిడేపల్లి : మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వంట మాస్టర్ షేక్ నాగుల్‌మీరా కుమారుడు షేక్ ఇమ్రాన్ బాష ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం నాగుల్ మీరా కుటుంబాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, మండలాల కార్యదర్శులు సైదులు, హస్సేన్, సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీను పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న దాతలు

అనంతగిరి : ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అభినందనీయమని గోండ్రియాల జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట షెడ్ నిర్మాణానికి దాతలు వంకాయలపాటి రమేష్, రామినేని విజయ్‌కుమార్, గుండు శ్రీధర్, ఆర్.నాగమణి, అంగడాల శ్రీనివాస్, బండ్ల నాగమణి, నాగజ్యోతి, జానకిరామయ్య, శ్రీధర్‌చారి మిత్రబృందం, తాళ్లూరి వెంకట్‌లు విరాళం అందజేసినట్లు తెలిపారు. పాఠశాలకు బీరువా, ఇన్వర్టర్, విద్యార్థులకు క్రీడాదుస్తులు, హిందీ రాతపుస్తకాలు కూడా అందజేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో గత ఏడాది పదవ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన అంగడాల రమ్యశ్రీకి రూ.7800, రెండవ ర్యాంకర్ మోత్కూరి దివ్యశ్రీకి రూ.4200 నగదు ప్రోత్సాహకాన్ని గంగూరి శ్రీనివాసరావు, ఎస్.శ్రీధర్, తల్లాడ శ్రీనివాసరావు, ఏలూరి విజయకుమారి, మాగి యాకోబు, బండ్ల మల్లయ్య, వాసిరెడ్డి రాము, బండ్ల కరుణాకర్‌లు అందజేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



హరిజన కాలనీలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి రవీందర్

మునగాల : ప్రస్తుతం విషజ్వరాలు ప్రబలుతున్నందున ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్ దీనదయాళ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హరిజన కాలనీలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని వారు సందర్శించి మాట్లాడారు. వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

చిలుకూరు : ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ గిరిబాబు, తహసీల్దార్ ధ్రువకుమార్‌లు అన్నారు. చిలుకూరు మండలంలోని జానకీనగర్‌లో ప్రజలు విషజ్వరాల బారిన పడడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కొనసాగుతోంది. దీంతో మంగళవారం వైద్య శిబిరాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, జ్యోత్స్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటరెడ్డి సేవలు మరువలేనివి




మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి

కోదాడ : ఉపాధ్యాయుడిగా, ఉపాధ్యాయ సంఘ నేతగా గడ్డం వెంకటరెడ్డి చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆకస్మిక మరణం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన దివంగత ఉపాధ్యాయుడు గడ్డం వెంకటరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుడిగా గడ్డం వెంకటరెడ్డి నిరంతరం కృషి చేసేవాడని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శివరామయ్య, అనీల్‌కుమార్, రావెళ్ల సీతారామయ్య, కే.ఏ మంగ, హనుమారెడ్డి, అప్పయ్య, రామారావు, శ్రీనివాసరెడ్డి, వీరబాబు, ప్రసాదరావు, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసగాళ్ల వలకు చిక్కొద్దు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : విద్యార్థులు, యువత ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ సైదిరెడ్డి అన్నారు. మంగళవారం చింతలపాలెం మండలం దొండపాడులో గల డీవీఎం శ్రీవిష్ణు విద్యానికేతన్ హైస్కూల్‌లో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్‌పై పోలీసు కళాబృందంతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ మోసగాళ్ల వలకు చిక్కవద్దని అన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురి అయితే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు, విద్యార్థినుల వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, పరిశ్రమ ఎస్‌ఓ రమేష్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ రాజీవ్, హోంగార్డు శ్రీను, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, చారి, నాగర్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఐ సైదిరెడ్డి

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి



కోదాడ : రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్‌నగర్: రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

కోదాడ : దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేసిన మహానేత రాజీవ్‌గాంధీ అని ఆయన చూపిన మార్గం సదా ఆచరణీయమని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని రంగా థియేటర్ సెంటర్‌లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, సామినేని ప్రమీల, ఏర్నేని బాబు, కందుల కోటేశ్వరరావు, డేగ శ్రీధర్, శ్రీనివాస్, తిరపతయ్య, బాగ్దాద్, సాయి, వెంకటేశ్వర్లు, శోభన్ పాల్గొన్నారు.

సాంకేతిక విప్లవానికి నాంది పలికిన రాజీవ్ గాంధీ

హుజూర్‌నగర్ : భారతదేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కె.మహేష్, యడ్ల విజయ్, ముక్కంటి, కె.ఉపేందర్, యోహాన్, సీహెచ్.రాము, చప్పిడి సావిత్రి, బి.చంద్రశేఖర్, కె.అరవిందరెడ్డి, వై.వీరబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : దేశాభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం కోదాడ మండలంలోని గణపవరంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాబిశెట్టి నాగప్రసాద్, పాపిశెట్టి సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, గోపిరెడ్డి, చిన్నకోటయ్య పాల్గొన్నారు.

అనంతగిరి : దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమీనాబాద్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి ముస్కు శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, డేగ కొండయ్య, వెంకటరెడ్డి, జ్ఞానేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాసర్ల బోస్, కాసర్ల కోటేశ్వరరావు, కాలె సామియేలు, చింతకాయల నాగరాజు, శెట్టి గిరి, చింతకాయల శ్రీను, కాసర్ల వెంకట్, కొమ్ము ఈదారావు, రవి పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు.. రాజీవ్ గాంధీ

చిలుకూరు : దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆదర్శప్రాయుడని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం చిలుకూరు మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా, మండల నాయకులు యడవెల్లి పుల్లారావు, సొందుమియా, అలసకాని వెంకటయ్య, గంగిరెడ్డి సైదిరెడ్డి, మైలార్‌శెట్టి వెంకయ్య, కొండా నరేష్, మండవ కనకమ్మ, కొడారు కోటయ్య, గుండు వెంకటేశ్వర్లు, కొడారు గురవయ్య, కోటయ్య, బద్రంరాజు పిచ్చయ్య, రాజశేఖర్‌రెడ్డి, భిక్షం, మణికంత పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురంలో దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని, మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ, నాగిరెడ్డి లింగారెడ్డి, పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శం

మోతె : భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు దేశానికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మోతె మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సామ చినవెంకటరెడ్డి, పులి ఈదయ్య, నంద్యాల అరుణమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొరిపెల్లి విక్రమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలుగు వీరన్న, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటరెడ్డి, జానకి రాములు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సెంటర్‌లో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, పీఏసీఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య, నాయకులు ఫకీర్ అహ్మద్, రవీందర్‌రెడ్డి, నాయుడు లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, పున్నయ్య, అచ్చయ్య, నాగుల్‌మీరా, జోజి, దస్తగిరి, బుడేసా, ప్రవీణ్, జాఫర్, సైదారావు, ఆంజనేయులు, గురవయ్య, బ్రహ్మారావు, నరసింహారావు, మన్సూర్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : గణపవరంలో..



మునగాలలో..



చిలుకూరులో..



నడిగూడెం : కాగితరామచంద్రాపురంలో..



మోతె : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



మఠంపల్లి : రఘునాథపాలెంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



అనంతగిరి : అమీనాబాద్‌లో..

క్షేత్రపాలకుడికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



ఆకుపూజలో పాల్గొన్న భక్తులు